మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు



భీమడోలులో మహిళలను సత్కరిస్తున్న సీఐ వి.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో, జెడ్పీటీసీ, సర్పంచ్



గణపవరం పీహెచ్‌సీలో మహిళా ఉద్యోగులను సన్మానించిన వైద్యాధికారి సిబ్బంది

భీమడోలు: మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం అనేక చట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారిని చైతన్యపరుస్తోందని భీమడోలు సీఐ వి.వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. భీమడోలు మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమడోలు విశ్రాంత ఉద్యోగుల భవనం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న ఆరుగురు మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానవత జిల్లా అధ్యక్షుడు రామిశెట్టి గంగాధరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా భీమడోలు సీఐ వి.వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎంపీడీవో జీఎల్ఎస్వీ రాఘవన్, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్ పాల్గొని ప్రసంగించారు. మానవత మండల చైర్మన్ గుల్ల నూకరాజు, సామాజిక సేవా కార్యకర్త బాదర్వాడ భారతి, బాయినేని విజయలక్ష్మి, తోట నరసవేణి, మహిళా కానిస్టేబుల్స్ మత్తే దివ్యదీప్తి, ఖండవల్లి పుష్పలతలకు జ్ఞాపికలను అందించి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్‌ను సన్మానించారు. జిల్లా మానవత శాంతరథాల కమిటీ చైర్మన్ అప్పక రాంబాబు, మండల అధ్యక్షుడు పచ్చా వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు వట్టి సుగుణాకర రావు, మాజీ చైర్మన్లు గోనుగుంట రమణశంకర్, గంధం వెంకట్రావు, ఉన్నమట్ల సత్యనారాయణ, భీమడోలు డైమండ్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తుమ్మల ఉమామహేశ్వర రావు, కోశాధికారి సత్యేంద్ర, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్, సత్యసేవా సమితి భక్త బృందం, సభ్యులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతితోనే సమాజ ప్రగతి

గణపవరం: మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో పోటీపడుతూ ముందంజలో ఉన్నారని, మహిళాభ్యున్నతితోనే సమాజ ప్రగతి సాధ్యమని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారి సంతోష్‌నాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం గణపవరం పీహెచ్‌సీలో పనిచేస్తున్న 30 మంది మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా మహిళలకు కొన్ని ప్రత్యేక చట్టాలు వచ్చాయని, వాటిని వినియోగించుకోవాలన్నారు. సీహెచ్ఓ జాలాది విల్సన్ మాట్లాడుతూ మహిళలను గౌరవించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. పీహెచ్‌సీలో వివిధ బాధ్యతలలో పనిచేస్తున్న 30 మంది సిబ్బందిని సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. పీహెచ్ఎన్ జి.వరలక్ష్మి, హెచ్‌వీ పద్మరాగం, కంటి వెలుగు అధికారి శ్రీనివాస్, ఆరోగ్య సహాయకుడు యోహాన్, సిబ్బంది పాల్గొన్నారు.

పిప్పర పీహెచ్‌సీలో

పిప్పర పీహెచ్‌సీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిబ్బంది కేకు కోసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎఫ్ఎన్‌వో నాగమణిని సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ మేరీ జోన్స్, ఫార్మాసిస్ట్ పి.నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు. గణపవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణపవరం సర్పంచ్ మూర అలంకారం, ప్రముఖ వైద్యురాలు రమాకుమారిని సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు చవ్వా రవి, క్లబ్ మాజీ అధ్యక్షుడు కె.సత్యనారాయణమూర్తి, అబ్దుల్ గఫూర్, సభ్యులు పాల్గొన్నారు.

నేటి సమాజ నిర్దేశకులు మహిళలు

భీమడోలు: భీమడోలు పోలీస్‌స్టేషన్, మండల డ్వాక్రా సమాఖ్య కార్యాలయం, భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. భీమడోలు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చావా సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో మహిళా పోలీసులను సత్కరించారు. మహిళా పోలీసులు కె.రత్నమానిక, జి.దీప్తి, హోంగార్డ్స్ దేవి, జ్యోతిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి సేవలను ప్రశంసించారు. భీమడోలు మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం పి.సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సింగారపు కుమారిని సిబ్బంది, డ్వాక్రా మహిళలు ఘనంగా సత్కరించారు. భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ సభ్యుడు చింతా శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో మహిళా వైద్యాధికారులను, సిబ్బందిని సత్కరించారు. కార్యక్రమాల్లో ఏఎస్సై వెంకటేశ్వరరావు, చలపతిరావు, వైద్యాధికారిణి సునీత, ఫార్మాసిస్ట్ ఎం.మహీధర్, పోలీస్ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.



భీమడోలులో మహిళా పోలీస్ సిబ్బందిని సత్కరిస్తున్న ఎస్సై చావా సురేష్‌కుమార్

పెదపాడు మండలంలో..

పెదపాడు: స్త్రీ లేకుంటే మానవ మనుగడలే లేదని జిల్లా రైతు విభాగం మాజీ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లాం విద్యాసాగర్ తెలిపారు. వట్లూరులో నిసకల కార్యవేదిక కమ్యూనిటీ హాల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రత్నకుమారి, వార్డు మెంబరు నాగమణిని ఘనంగా సత్కరించారు. సర్పంచ్ గుజ్జుల రత్నకుమారి, ఆరోగ్య సిబ్బంది నల్ల అప్పారావు, ఎంపీహెచ్ఈఓ కృష్ణారావు, గోవిందరావు, నాగమల్లేశ్వరి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

ఉంగుటూరు: మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని ఉంగుటూరు తహసీల్దారు వెంకటరమణ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మహిళా ఉద్యోగులతో కేక్ కట్ చేయించి వారిని ఘనంగా సత్కరించారు. ఉత్తమ సేవలందించిన ఎన్నికల డీటీ కిరణ్మయిని సత్కరించారు. ఆర్ఐ సత్యనారాయణ, టీటీ పోతురాజు, ఎన్నికల సీనియర్ అసిస్టెంటు సాయిరమేష్, వీఆర్వోలు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఉంగుటూరు ఐవీ ప్రసాదు ఐ ఇన్‌స్టిట్యూట్‌లో మహిళా దినోత్సవం నిర్వహించారు. సర్పంచి బండారు సింధు పాల్గొన్నారు. వెలుగు సంస్థ ఆధ్వర్యంలో గ్రామ వలంటీర్లు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలను సత్కరించారు. జాకెట్టు ముక్కలు, స్వీటు బాక్సులు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షుడు పెనుగొండ సూర్యచంద్రరావు ఎంపీటీసీ పెనుగొండ బాలకృష్ణ అందజేశారు. ఎంపీటీసీ సందక రాంబాబు, రంగు వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళలకు దుస్తుల పంపిణీ

గణపవరం: మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని మానవత సంస్థ రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎస్.జానకి రామరాజు అన్నారు. గణపవరం మండల మానవత ఆధ్వర్యంలో గణపవరం పోలీస్‌స్టేషన్ వద్ద మహిళా దినోత్సవం నిర్వహించారు. సంతపాకలలో నివాసం ఉంటున్న 50 మంది పేద మహిళలకు ఎస్సై వి.వెంకటేశ్వరరావు చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. మండల మానవత అధ్యక్షుడు వంకాయల రామారావు, మాజీ అధ్యక్షుడు గంటా అన్నవరం, రుద్రరాజు ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్‌వీఎస్ రాజు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు



భీమడోలు అయ్యప్పస్వామి ఆలయంలో అభిషేక పూజలు చేస్తున్న మాలధారులు

భీమడోలు: జాతీయ రహదారి భీమడోలు గోదావరి కాల్వ గట్టుపై అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం స్వామి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని పంచామృతాభిషేకాలు, విశేష పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు బృందావన పవన్ స్వామి వారికి 11 రకాల అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసారు. తొలుత ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. అనంతరం ఆలయంలో భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తాడ శ్రీనివాసరాజు, గురుస్వామి అల్లూరి రాఘవేంద్రరావు, సీహెచ్ చక్రవర్తి, స్వాములు సీహెచ్ చక్రవర్తి, సవలం నాని, పసుపులేటి వెంకట్రావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హోలీ వేడుకలు



హోలీ సంబరాల్లో పాల్గొని నూతన వస్త్రాలు అందించిన ప్రవీణ్‌కుమార్ పటేల్

భీమడోలు: మండలంలోని హోలీ వేడుకలను యువతీ యువకులు ఉత్సాహభరిత వాతావరణంలో బుధవారం జరుపుకున్నారు. బీజేపీ భీమడోలు మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ పటేల్ ఆధ్వర్యంలో భీమడోలు, సూరప్పగూడెంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన యువకులు పలు పరిశ్రమల్లో పని చేస్తున్నారు. దీనితో ఈ హోలీ సంబరాల్లో భాగంగా ఆ ప్రాంతాలకు చెందిన యువకులు, స్థానిక యువకులతో కలిసి సందడి చేశారు. పటేల్ తన స్నేహితులతో కలిసి స్వీట్లు పంచుకున్నారు. వారికి నూతన వస్త్రాలను బహూకరించారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ సంస్థ ప్రతినిధులకు సత్కారం



వైఎస్సార్ సీపీ అనుబంధ సంస్థల ప్రతినిధులను సత్కరించిన కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్

ఉంగుటూరు: మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ పంచాయతీ రాజ్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ బుధవారం జిల్లాలోని ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), దెందులూరు ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్యచౌదరిని వారు కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యేలు శాలువా కప్పి సత్కరించారు.

ఎస్సీ వర్గీకరణ కోసం మహా సంగ్రామ యాత్ర



వట్లూరు శివారు శౌరిపురంలో పాదయాత్ర ప్రారంభిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

పెదపాడు: ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మాదిగల సంగ్రామ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పీఎస్ దెందులూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కొత్తపల్లి మురళీకృష్ణ మాదిగ తెలిపారు. పెదపాడు మండలంలోని శౌరిపురం నుంచి ప్రారంభిన ఈ పాదయాత్ర కలపర్రు మీదుగా హనుమాన్ జంక్షన్ ఏపూరు గ్రామం చేరుకుంటుందని చెప్పారు. రాత్రి సమయంలో ఏపూరులో బసచేసి గురువారం కృష్ణా జిల్లాలో పాదయాత్ర సాగుతుందన్నారు. ఈ పాదయాత్రలో ఎమ్ఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తనగాల శేఖర్ మాదిగ, పసుపులేటి చినబాబు, బయ్యారపు రాజేశ్వరరావు, చొదిమెళ్ల వీరయ్య, ఇనపర్తి మాధవరావు పాల్గొన్నట్లు మురళీకృష్ణ తెలిపారు.

డాక్టర్ మానసకు సత్కారం

ఏలూరు(మెట్రో) : జిల్లాలో ప్రజలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న జిల్లా ఎన్‌సీడీ ప్రాజెక్ట్ అధికారి, ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డా సీహెచ్.మానస అభినందనీయురాలు అని జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వైద్యురాలు మానసను కలెక్టర్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యురాలు మానస సేవలను కొనియాడారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి, డీఆర్‌వో ఏవీఎస్ఎస్.మూర్తి, జెడ్పీ సీఈఓ కె.రవికుమార్, జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి నాగరాణి, పోలవరం డీఎస్పీ లతాకుమారి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



విశాఖలో వాసుబాబును సన్మానిస్తున్న కాపు సంఘీయులు

గణపవరం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఉత్తరాంధ్ర జిల్లాలో ప్రచారం నిర్వహిస్తున్నారు. రెండు రోజులుగా ఉత్తరాంధ్ర జిల్లాలో పలువురు ప్రముఖులు, కాపు సంఘ నాయకులు, పట్టభద్రులను కలిసి వైఎస్సార్ సీపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం రాత్రి విశాఖలో జరిగిన పార్టీ నాయకులు, పట్టభద్రుల సమావేశంలో వాసుబాబు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. యువతకు అండగా ఉన్న ముఖ్యమంత్రికి మనమంతా అండగా నిలవాలని, రానున్న కాలంలో రూ.13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో ప్రారంభించనున్న పరిశ్రమలలో రాష్ట్రంలోని విద్యావంతులందరికీ ఉద్యోగాలు లభిస్తాయని వాసుబాబుఅన్నారు. అనంతరం కాపు సంఘీయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కాపుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని, రాజకీయంగా ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరపున పలు ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేసి, కరపత్రాలను పంచారు.

దైవ సందేశాన్ని పరిపూర్ణంగా ఆచరించాలి



దివ్య పూజాబలిని అర్పిస్తున్న ఏలూరు పీఠాధిపతులు రెవరెండ్ జయరావు పోలిమెర

భీమడోలు: దైవ సందేశాన్ని పరిపూర్ణంగా ఆచరించినప్పుడే నిజమైన భక్తులవుతారని ఏలూరు బిషప్ రెవరెండ్ జయరావు పోలిమెర అన్నారు. భీమడోలు ఆర్‌సీఎం చర్చి ప్రాంగణంలో నిర్వహిస్తున్న 36వ సజీవధారల కూటికలు మూడోరోజైన మంగళవారం రాత్రితో ఘనంగా ముగిసాయి. ముఖ్యఅతిథిగా హాజరైన జయరావు పోలిమెర నూతనంగా నిర్మించిన మరియ తల్లి గృహాన్ని ఆయన సందర్శించి విశ్వాసులను ఆశీర్వదించారు. అనంతరం భక్తులను ఉద్దేశ్యించి ఏర్పాటుచేసిన సభకు విచారణకర్త నెల్సన్ జాన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన జయరావు పోలిమెర ప్రసంగించారు. విచారణ కర్త ఫాదర్ నెల్సన్ జాన్ మాట్లాడుతూ కూడికలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల్లో విశ్వాసులు, భక్తులు పాల్గొన్నారు. దివ్యపూజా బలిని సమర్పించారు. భీమడోలు విచారణకర్త నెల్సన్ జాన్ తన స్వరకల్పనలో రూపొందించిన కొత్త పాటను జయరావు పోలిమేర ఆవిష్కరించారు. కర్నూలు సీనాయ్ రిట్రీట్ సెంటర్ రెవరెండ్ ఫాదర్ ఆజేష్, తెలంగాణ, ఆంధ్ర రీజనల్ సుపీరియల్ ఫాద ర్ జోష్ కణ్ణంపల్లి, భీమడోలు విచారణ కర్తలు నెల్స న్ జాన్, జోబి, డీపాల్ స్కూలు ప్రిన్సిపల్ ఫాదర్ రాజు, బాయ్స్ హోం డైరెక్టర్ ఫాదర్ జోషి, కన్యస్త్రీలు, డీపాల్ విన్సెంట్ సొసైటీ సభ్యులు, జీసస్ యూత్ మరియదళ సభ్యులు, భక్తులు, విశ్వాసులు పాల్గొన్నారు.

హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలి



అర్ధవరం వెల్‌నెస్ కేంద్రంలో రోగులను పరీక్షిస్తున్న డా.సంతోష్

గణపవరం: గ్రామాల్లోని హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల్లో ప్రతిరోజు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు ఇస్తారని, ఈ సేవలను వినియోగించుకోవాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారి సంతోష్ నాయుడు అన్నారు. గణపవరం మండలం అర్ధవరం ఆరోగ్య కేంద్రంలో బుధవారం జన ఔషధి దివాస్ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో జన ఔషధి దివస్ ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైపర్‌టెన్షన్, డయాబెటిస్ ఉన్న రోగులను పరీక్షించి వారికి నెలకు సరిపడ మందులు అందజేశారు. అన్ని సచివాలయాల్లో ఈ కార్యక్రమం నిర్వహించి మందులు అందజేశామన్నారు. హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో ప్రతి రోజూ రోగులను మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ పరీక్షించి మందులు ఇస్తారని, ప్రతి నెల రెండు పర్యాయాలు వైద్య సిబ్బంది మీ గ్రామాలకు వచ్చి ఉచిత వైద్యసేవలు అందిస్తారని రక్త పరీక్షలు, నీరుడు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఇస్తారని చెప్పారు. సీహెచ్‌వో జాలాది విల్సన్, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



దెందులూరు విష్ణు ఆలయంలో ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీ రామదండు కమిటీ

దెందులూరు: ఈ నెల 22న దేవతామూర్తుల గ్రామోత్సవం, శోభాయాత్ర నిర్వహించనున్నట్టు శ్రీరామదండు కమిటీ నాయకులు సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. దెందులూరులో అర్చకులతో మహానివేదన చేస్తున్న 9 ఆలయాల ఉత్సవ విగ్రహాలను 9 రథాలపై ఊరేగిస్తామన్నారు. ఉదయం 10.45 గంటలకు శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. హిందూధర్మం పరిరక్షణకు తెలుగు సంస్కృతి సంప్రదాయాలను మరింత బలపరిచేందుకు 108 మంది ముత్తైదువులతో గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పిస్తామన్నారు. ప్రతి గుమ్మానికి మామిడి ఆకు తోరణాలు కట్టి దాదాపు 4 వేల హనుమాన్ జెండాలను పంపిణీ చేస్తామన్నారు. కమిటీ సభ్యులు రాజేష్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలతో కూడిన ఉగాది తెలుగు క్యాలెండర్‌ను ముద్రించామన్నారు. కార్యక్రమంలో రంగనాథ్, కింగ్, శేఖర్, శ్రీను, నరేంద్ర, వెంకటేశ్వరరావు, సుబ్బారావు తదితరులున్నారు.

అనుబంధ కమిటీలు పార్టీ విజయానికి వారధులు



వైఎస్సార్ సీపీ జిల్లా అనుబంధ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: వైఎస్సార్ సీపీ అనుబంధ కమిటీలు పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయానికి వారధులని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో కొఠారు అబ్బయ్యచౌదరిని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అనుబంధ కమిటీల అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలిశారు. వారందరికీ మెడలో పార్టీలు కండువాలు కప్పి అభినందించారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా సేవలందించాలని కోరారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాదరావు, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు గూడపాటి పవన్‌కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రాజా, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పద్మావతి గిరిబాబు, పంచాయతీ విభాగం జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు పి.చరణ్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు పాలడుగు మురళీశ్యామ్, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల నియమించారన్నారు. అనంతరం అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, ఫారెస్ట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పళ్ళెం ప్రసాద్, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు ఉన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం కావాలి

జగనన్న ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం దెందులూరు జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులందరి సౌకర్యార్థం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రోడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్య కల్పిస్తున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో లబ్ధిదారులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇళ్ళు పూర్తి చేసిన లబ్ధిదారులను అభినందించారు. అనంతరం దెందులూరు గ్రామ అధ్యక్షుడు పోకల రాంబాబు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు చెప్పిన సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల జగనన్న సచివాలయ కన్వీనర్ కట్టా ఏసుబాబు, జిల్లా కార్యదర్శులు చల్లా మేరీ రాజు, కొంగర రత్నకుమార్ అబ్బాస్, ఎంపీటీసీ తోట విజయకుమారి, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు కొలుసు గణపతిరావు, కట్టా వెంకటేశ్వరరావు, వన్నెకూటి సుందరం, క్రీస్తురాజు, వార్డు మెంబర్లు, సచివాలయ గృహసారథులు పాల్గొన్నారు.

దోమలతో వ్యాధుల వ్యాప్తి

ఉంగుటూరు: దోమలతో వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలవృద్ధిని నివారించవచ్చని మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు అన్నారు. బుధవారం కాగుపాడు పీహెచ్‌సీ పరిధిలో ఆరోగ్య సిబ్బంది ఫీవర్ సర్వే, డ్రైడే కార్యక్రమాలను నిర్వహించారు. ఆరోగ్య విస్తరణాధికారి కె. శ్రీనివాస రావు, ఆరోగ్య పర్యవేక్షకులు ఏవీ సుబ్బలక్ష్మి, గ్రామ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నసమారాధన

గణపవరం: గణపవరంలోని దండు మారెమ్మ జాతర మహోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పూజలు చేసి సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నసమారాధన ప్రారంభించారు. సుమారు మూడువేల మంది భక్తులు అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కొనిశెట్టి రమే ష్, సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

గోపన్నపాలెం సర్పంచ్ నాగమల్లేశ్వరికి అవార్డు



సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరిని సత్కరిస్తున్న జలజీవన్ మిషన్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్

దెందులూరు: ఉపాధ్యాయ ఉద్యోగాన్ని వదిలి ప్రజా ప్రతినిధిగా సేవలందిస్తున్న గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి అభినందనీయురాలని జలజీవన్ మిషన్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్ అన్నారు. సర్పంచ్ నాగమల్లేశ్వరికి జలజీవన్ మిషన్ ద్వారా ఉత్తమ సర్పంచ్ అవార్డును అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సచివాలయంలో సర్పంచ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కామా కుమార్‌బాబు, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వాప్రభుదాసు, పార్టీ గ్రామ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ, వార్డు మెంబర్లు, సచివాలయ ఉద్యోగులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

మానవత భవన నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం

పెదపాడు: మండలంలోని అప్పనవీడు మానవత శాఖ భవన నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త సిరి ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని నెర్సు శ్రీనివాస్ రూ.10లక్షల విరాళం అందిస్తున్నట్లు మానవత చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు తెలిపారు. ఇటీవల మానవత భవనానికి శంకుస్థాపన చేసిన వెంటనే శ్రీనివాస్ తన తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు బేబీ శకుంతల జ్ఞాపకార్థం రూ.10 లక్షలు విరాళం అందించారని తెలిపారు. నిర్మాణాన్ని త్వరిగతిన పూర్తి చేస్తామన్నారు. గతంలో శ్రీనివాస్ రూ.1.75 లక్షల విలువైన వాటర్ ట్యాంకరును అందించారని కోటేశ్వరరావు చెప్పారు.

దెందులూరు పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ

దెందులూరు: పెండింగ్ కేసులు లేకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పెదవేగి సీఐ ఎన్.దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం రాత్రి దెందులూరు పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల్లో లోక్ అదాలత్, ట్రాఫిక్, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, పోలీస్‌స్టేషన్ పరిశీలించారు. ఎస్సై ఐ.వీర్రాజు, సిబ్బంది విధితో మాట్లాడారు.

బీసీ మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ కావాలి

ఏలూరు (టూటౌన్) : బీసీ మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం, బీసీ ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీరామ్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెదపాడు జెడ్పీటీసీ గంటా పద్మశ్రీ, ఉపాధ్యాయురాలు ఎస్.ఉషారాణిలను సత్కరించారు. ఈ సందర్భంగా లక్కోజు రాజగోపాలాచారి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగితేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. కేబినేట్‌లో 9 మంత్రి పదవులు బీసీలకు ఇవ్వగా వీరిలో నలుగురు మహిళలే ఉన్నారన్నారు. మహిళా రక్షణకు దిశా చట్టం, డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ, ఆసరా పథకం, రాష్ట్రంలో 33 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ఏలూరులో ఎమ్మెల్యే ఆళ్ల నాని మహిళలకు అగ్రతాంబూలం వేస్తున్నారన్నారు. నగర మేయర్, సాహిత్య అకాడమీ చైర్మన్, ఈడా చైర్మన్, 28 మంది బీసీ కార్పొరేటర్లు వంటి అనేక పదవులు బీసీలకు ఇస్తున్నారన్నారు.